రాంపూర్‌గడ్డలో అటవీ అధికారుల సోదాలు

- నాటు తుపాకులు కలిగి ఉన్న వ్యక్తి అరెస్టు

పోలీసులు స్వాధీనం చేసుకున్న నాటు తుపాకులు,

గాంధారి, ఫిబ్రవరి 12: మండలంలోని రాంపూర్‌గడ్డలో నాటు తుపాకులు కలిగి ఉన్న ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రాంపూర్ గడ్డకు చెందిన వల్లెపు హన్మంతు గ్రామ సమీంలోని అడవిలో జంతువులను వేటాడుతున్నాడనే సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు అక్కడికి వెళ్లారు. అధికారులను చూసి హన్మంతు పారిపోవడంతో గ్రామంలోని అతడి ఇంట్లో సోదాలు చేశారు. ఇంట్లో జంతువులను వేటాడడానికి ఉపయోగించే రెండు నాటు తుపాకులతోపాటు 15 నాటు బాంబులు, కత్తులను గుర్తించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదుచేసుకొన్న పోలీసులు గ్రామంలో గాలించి హన్మంతును అదుపులోకి తీసుకొన్నారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ

భిక్కనూరు, ఫిబ్రవరి 12 : మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ వరకు అల్పాహారాన్ని అందించేందుకు మాజీ ఎంపీటీసీ పుల్లురి బాల్‌నర్సవ్వ, రామస్వామి ముందుకు వచ్చారు. సోమవారం సు మారు 45 మంది పదో తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేం ద్రప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మార్కండేయ జయంతి

- ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 12 : జిల్లాల్లో సోమవారం మార్కండేయ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పలు మండలాల్లో పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిచ్కుంద లోని మార్కండేయ మందిరంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించగా.. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కా రాలను అందజేశారు. ఎల్లారెడ్డిలోని పద్మశాలీ సంఘ సభ్యులు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలో పద్మశాలీ కుల సంఘ భవనం నుంచి మార్కండేయ ఆలయం వరకు కలశాల ఊరేగింపు నిర్వహిం చారు. ఆలయంలోని మార్కండేయ విగ్రహానికి వేదపడితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్నూర్‌లోని మార్కండేయ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊయల సేవ నిర్వహించారు. పిట్లంలో పద్మశాలీ సంఘ స భ్యులు, మహిళలు బోనాలతో మార్కండేయుడి చిత్రపటా న్ని రథంపై ఏర్పాటు చేసి కోలాటం ఆడుతూ బ్రహ్మంగారి ఆలయం నుంచి చెరువుకట్ట రామేశ్వర ఆలయం వరకు ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఆలయంలో మార్కండే య జయంతిని నిర్వహించారు. పద్మశాలీ సంఘాలు, ఆల య కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశాయి. బాన్సువాడ మండలంలోని బోర్లం, తాడ్కోల్ గ్రామాల్లో మార్కండేయ జయంతిని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తాడ్కోల్‌లో మహిళలు బోనాలతో మార్కండేయ మందిరం వరకు శోభాయాత్ర నిర్వహించి పూజలు చేశారు. బోర్లంలోని మార్కండేయ మందిరంలో మార్కండేయ స్వామి ఉత్సవ విగ్రహానికి తొట్టెల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పూజారి శ్రీధర్‌పంతులు, పద్మశాలీ సంఘం పెద్దలు అన్నం హన్మాండ్లు, నాగయ్య, పద్మ రమేశ్, నాగభూషణం, సుప్పని అంజయ్య, బాబు, నారాయణ, బస్వరాజ్, సుభాష్, ప్రవీణ్‌కుమార్, వినయ్, సాయిబాబా పాల్గొన్నారు.

భిక్కనూరు మండలం జంగంపల్లిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ చిత్ర పటాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు. బాన్సువాడలోని మార్కండేయ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, నాయకులు ఎజాస్, దొడ్ల నీరజా వెంకట్‌రాం రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ మోహన్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. బీబీపేట్‌తోపాటు మాందాపూర్, రాజంపేట మండ లం బస్వన్నపల్లిలోని మార్కండేయ ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు లక్కపత్ని రవి, కార్యదర్శి సామల బాల్‌చంద్రం, కోశాధికారి అరవింద్, సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. దోమకొండలోని మార్కండేయ ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు బొమ్మెర ప్రవీణ కుందిన వినోద్, రాజేందర్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, అనిల్, జగదీశ్, మహదేవ్, కోశాధికారి గణేశ్ నారాయణ, సీడీసీ చైర్మన్ నర్సయ్య, పద్మశాలీ కుల పెద్దలు, చేనేత సహకార సంఘం సభ్యులు, డైరెక్టర్లు, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలోని మార్కండేయ ఆలయంలో ఉమా మహేశ్వరుల వివాహం నిర్వహిస్తున్న భక్తులు

బీబీపేట్‌లో ఆలయానికి మంగళహారతులతో వెళ్తున్న మహిళలు

బిచ్కుందలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే షిండే

గాంధారి మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మద్నూర్‌లో తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఆర్డీవో సాయన్న

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 12 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. కామారెడ్డి సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూకు 27, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్‌కు 10, డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్‌కు 2, డీపీవోకు 5, డబుల్ బెడ్రూంకు 15, మున్సిపల్‌కు 2, డీఆర్డీవోకు 1, ఎస్సీ డెవలప్ మెంట్‌కు 1, ఎస్పీ ఆఫీస్‌కు 1, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు 3 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బీర్కూర్ ఎస్సైగా రాజశేఖర్‌రెడ్డి

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 12 : బీర్కూర్ ఎస్సైగా రాజశేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నిజాంసాగర్ నుంచి బదిలీపై వచ్చారు. బీర్కూర్ ఎస్సైగా పని చేసిన నర్సింహులు కామారెడ్డికి బదిలీపై వెళ్లారు.

రేపు ఆలయ షాపింగ్ కాంప్లెక్స్‌లకు వేలం

మాచారెడ్డి, ఫిబ్రవరి 12 : మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలోని వీరహన్‌మాన్ ఆలయ ఆవరణలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లకు ఈ నెల 14న ఆలయ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో ప్రభురాం చంద్రం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 షాపింగ్ కాంప్లెక్స్‌లకు గాను 18 షాపింగ్ కాంప్లెక్స్‌లకు దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాలకు ఆలయంలోని కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 12 : మండలంలోని బొప్పాస్‌పల్లి గ్రామ శివారులోని కంపల గండి అటవీ ప్రాంతంలో సోమవారం పేకాట స్థావరంపై దాడి చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. వారి నుంచి రూ.38,240 నగదును, 9 బైక్‌లు, 14 సెల్ ఫోన్లు స్వాధీనపరుచున్నట్లు ఆమె తెలిపారు. ఈ పేకాట స్థావరంపై స్పెషల్ పార్టీ పోలీసులు, కామారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్, నస్రుల్లాబాద్ క్రైం పార్టీ పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

మొక్కలు నాటిన దవాఖాన సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు

మొక్కలు నాటుతున్న వైద్య సిబ్బంది, ఫారెస్టు అధికారులు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 12 : బాన్సువాడ ప్రభుత్వ మాతా-శిశు దవాఖాన ఆవరణలో స్థానిక ఫారెస్టు అధికారులతో కలిసి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, సిబ్బంది సోమవారం మొక్కలు నాటారు. నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణ వేణి, నర్సింగ్ ఇన్‌చార్జిలు శాంతకుమారి, ఆరోగ్యజ్యోతి, సుబ్బాయమ్మ, అమృతమ్మ, ఫారెస్టు అధికారులు ఎఫ్ఎస్‌వో సంజీవ్, ఎఫ్‌బీవోలు శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కామారెడ్డి, ఫిబ్రవరి 12 : జిల్లా కేంద్రంలోని భవిత పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ అంశాల్లో (చిత్రలేఖనం, పాటలు తదితర) పోటీలు నిర్వహించారు. ఇందులో ఒక్కో విభాగం నుంచి ముగ్గురి చొప్పున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు డీఈవో రాజు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28న రవీంద్ర భారతిలో నిర్వహించే పోటీలకు పంపించినట్లు తెలిపారు.

అంతర్జాతీయ మాస్టర్ అథెటిక్స్‌లో ఆర్ఎస్సై ప్రతిభ

గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ పోటీలకు..

కోటగిరి, ఫిబ్రవరి 12 : హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో కామారెడ్డి రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్సై) చంద్రశేఖర్‌గౌడ్ గోల్డ్‌మెడల్ సాధించాడు. 400 మీటర్ల రన్‌లో గోల్డ్‌మెడల్ సాధించి, శ్రీలంకలో త్వరలో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. చంద్రశేఖర్‌గౌడ్ కోటగిరి మండలం యాద్గార్‌పూర్ గ్రామానికి చెందిన అంజాగౌడ్- లక్ష్మి దంపతుల మూడో సంతానం. 2018లో కొలువు సాధించి, ఆరేండ్లు కామారెడ్డి ఎస్సీ కార్యాలయంలో ఎంటీవోగా పనిచేశాడు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో పోటీల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

గోల్డ్‌మెడల్ చూపుతున్న ఆర్ఎస్సై చంద్రశేఖర్‌గౌడ్

నాగమడుగు మత్తడి పనుల పరిశీలన

నాగమడుగు మత్తడి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో భుజంగరావు

నిజాంసాగర్, ఫిబ్రవరి12: మండలంలోని వొడ్డెపల్లి-కొమలంచ గ్రామ శివారు ప్రాంతంలో రూ.476 కోట్లతో చేపట్టిన నాగమడుగు మత్తడి నిర్మాణ పనులను బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు సోమవారం పరిశీలించారు. మత్తడి నిర్మించే ప్రాంతంతోపాటు పైపులైను వెళ్లే మార్గంలో భూములు కోల్పోయిన రైతుల వివరాలను తెలుసుకున్నారు. మత్తడి నిర్మాణ పనుల్లో అక్కడక్కడ పెద్ద పెద్ద బండ రాళ్లు ఉండడంతో వాటిని తొలగించేందుకు బ్లాస్టింగ్ అనుమతి కోసం మంజీరా ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్ ఆఫీస్‌లో రికార్డులను తనిఖీ చేశారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. తహసీల్దార్ భిక్షపతి, ఆర్ఐ అంజయ్య, సర్వేయర్ శ్రీకాంత్ ఉన్నారు.

సీనియర్లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలి

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన గురుకుల ఉపాధ్యాయులు

ఉప్పల్‌వాయి, ఎల్లారెడ్డి గురుకుల పాఠశాలల్లో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డి రూరల్/ పెద్దకొడప్‌గల్/ రామారెడ్డి/భిక్కనూరు, ఫిబ్రవరి 12: రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలనికోరుతూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఎల్లారెడ్డి, పెద్దకొడప్‌గల్, ఉప్పల్‌వాయి, భిక్కనూరులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ఆవరణలో మధ్యాహ్న విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఐదేండ్లుగా బదిలీలు, ప్రమోషన్లు, జీవో నంబర్ 317 అమలు చేయక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యమంత్రి చొరవ తీసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా, జీవో 317 అమలు చేయకుండా ఈ నెల 14వ తేదీన ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నదని, దీంతో పదివేల మంది సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా ల ఉపాధ్యాయులు నవీన్, మహేందర్, శ్రీనివాస్, రాజేశ్వర్, రాంకుమార్, ఆగమయ్య, గురుకుల పాఠశాల రెగ్యులర్ ఉపాధ్యాయురాలు, చీఫ్ సూపరింటెండెంట్ మీనాక్షి,ఉపాధ్యాయులు రంజిత, చైతన్య, ల లిత, విజయలక్ష్మి, రజిత, శివ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మల్లూర్ ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

నిజాంసాగర్, ఫిబ్రవరి12: మండలంలోని మల్లూర్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామానికి చెందిన ఉపాధి కూలీ చాకలి లక్ష్మీ కుటుంబీకులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. తమ కుటుంబం ఐదు వారాలపాటు కూలీ పనులు చేసిందని, అందుకు సంబంధించిన డబ్బులు ఇంకా తమకు అందలేదని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కాశీరాంను అడగగా తమపై దాడికి దిగాడని తెలిపారు. అతడిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ప్రతి ఒక్కరూ యోగా చేయాలి

బిచ్కుంద, ఫిబ్రవరి 12: ప్రస్తుతం మానసిక ఒత్తిడి, సమస్యలు లేని జీవితం లేదని, దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ రోజుకు అరగంటపాటు యోగా చేయాలని హరిద్వార్ నుంచి విచ్చేసిన బాబా రాందేవ్ శిష్యుడు యజ్ఞదేవ్ సూచించారు. యోగా చేయడంవల్ల శరీరానికి నూతనోత్సాహం కలుగుతుందని, ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా ఉండేలా చేస్తుందన్నారు. దయానంద సరస్వతీ జయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులకు యజ్ఞం, యోగా చేయడంతో కలిగే లాభాలను వవరించారు. యజ్ఞం చేయడంతో యజ్ఞగుండం ద్వారా వచ్చే పొగ వాతావరణంలో పేరుకుపోయిన కాలుష్యాన్ని పోగొట్టి స్వచ్ఛతకు దారి తీస్తాయన్నారు. దీంతో అతివృష్టి, అనావృష్టి ఏర్పడదన్నారు. ఇల్లు పరిసరాలు బాగుపడాతాయన్నారు.

రామేశ్వర ఆలయం వద్ద నవనాథ శతాబ్ది ఉత్సవాలు

రామేశ్వర ఆలయంలో సామూహిక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పిట్లం, ఫిబ్రవరి 12: మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామపంచాయతీ పరిధిలో రామేశ్వర ఆలయం వద్ద భక్తులు నవనాథ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం భక్తులు రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో సామూహిక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

పాడి రైతులకు గేదెల పంపిణీ

సదాశివనగర్, ఫిబ్రవరి 12 : విజయ డెయిరీ అడ్లూర్ ఎల్లారెడ్డి బీఎంసీ పరిధిలోని లింగంపల్లి, ట్రేక్రియాల్, అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామాలకు చెందిన పాడి రైతులకు ముద్ర పథకం కింద పాడి పశువులను అందించినట్లు అడ్లూర్ ఎల్లారెడ్డి బీఎంసీ మేనేజర్ యాడారం రమేశ్ చారి తెలిపారు. సోమవారం ఆయన లింగంపల్లి గ్రామంలో పాడి రైతులకు గేదెలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డెయిరీ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

రామారెడ్డి మండలానికి రూ. కోటీ 5 లక్షల నిధులు మంజూరు

రామారెడ్డి, ఫిబ్రవరి 12: మండలానికి ఉపాధి హామీ నిధులు కోటీ 5 లక్షల నిధులు మంజూరైనట్లు జడ్పీటీసీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్నారం గ్రామానికి రూ.20 లక్షలు, గోడుగుమర్రి తండా రూ.10 లక్షలు, స్కూల్ తండా రూ. 10లక్షలు, బట్టుతండా రూ.10 లక్షలు, జగదాంబతండా రూ. 10 లక్షలు, రామారెడ్డిగ్రామానికి రూ.10లక్షలు, గొల్లాపల్లి రూ.5 లక్షలు, ఇసన్నపల్లీ రూ.5లక్షలు, ఉప్పల్‌వాయికి రూ.10 లక్షలు, గిద్దకు రూ.10 లక్షలు, మోషన్‌పూర్‌కు రూ. 5 లక్షల చొప్పున మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అందజేత

పోలీస్‌స్టేషన్ ఆవరణలో బాధితులకు సెల్‌ఫోన్లను అందజేస్తున్న సీఐ రవీందర్‌నాయక్

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 12: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను బాధితులకు ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం సీఐ రవీందర్‌నాయక్, ఎస్సై బొజ్జ మహేశ్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాల మేరకు వారం రోజులుగా ఫోన్ల రికవరీ కోసం స్పెషల్‌డ్రైవ్ చేపట్టగా.. సర్కిల్ పరిధిలో లభ్యమైన 13 ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు తమ ఆధార్‌తోపాటు ఫోన్ వివరాలను సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

కళాశాల విద్యార్థులకు రక్త పరీక్షలు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 12: ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం రక్త పరీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన శిబిరంలో భాగంగా రక్త పరీక్షల అనంతరం హిమోగ్లోబిన్ శాతం తగ్గితే కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరగడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సంజయ్, డాక్టర్ సంగీత, ఫార్మాసిస్ట్ రవితేజ, ఏఎన్ఎం సునీత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి జీవదాన్‌లో వ్యాసరచన పోటీలు

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 12: ఎల్లారెడ్డి పట్టణంలోని జీవదాన్ పాఠశాలలో సీఎంఐ ఫౌండర్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ బాబు తెలిపారు. ' మహిళా సాధికారత - సమాజంలో మహిళల పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించగా.. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి వెయ్యి రూపాయలు, మెమెంటో, ద్వితీయ బహుమతిగా ఐదు వందల రూపాయలు, మెమెంటో, పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ రెండు వందల రూపాయలతో పాటు, ప్రోత్సాహక బహుమతులను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జోబిష్, ఉపాధ్యాయ బృందం, మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జొన్న పంటను పరిశీలించిన ఏఈవో

జొన్న పంటను పరిశీలిస్తున్న ఏఈవో

పిట్లం, ఫిబ్రవరి 12: మండలంలోని మార్దండ గ్రామంలో రైతులు సాగుచేస్తున్న జొన్న పంటను ఏఈవో ప్రదీప్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్న పంటలో అధికంగా మొగి, కత్తెర పురుగు, పేనుబంక ఎక్కువగా ఉండడంతో వాడాల్సిన మందులతోపాటు పలు సలహాలు, సూచనలు చేశారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I'm MOHAMAD JAVID ALI S/o. Mohamad Jafer Ali R/o.10/12/161, Nizamabad District TS have Changed My Name as MOHD JAVEED ALI S/o. Mohd Jaffar Ali
NT-paramesh goud

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నూతన ఎస్సైకి సన్మానం

రామారెడ్డి, ఫిబ్రవరి 12: రామారెడ్డి మండలానికి కొత్తగా వచ్చిన ఎస్సై విజయ్‌కొండను గోకుల్‌తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు సోమవారం మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌నాయక్, వసంత్‌నాయక్, రమేశ్, ఇసాయిపేట్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శికి..

నిజాంసాగర్, ఫిబ్రవరి12: మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గున్కుల్ పంచాయతీ నుంచి బదిలీపై వచ్చిన రవి రాథోడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామపెద్దలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, సాయిలు, అహ్మద్, చాంద్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.